# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం ఫిబ్రవరి 22 2024 పేజీలు : 8






## వాలంటీర్ల సేవ లు వెలకట్టలేనిది

▸ ఎమ్మెల్సీ అభ్యర్థి మేరుగా మురళీధర్



# నేను వెళుతున్నా...

# వైసీపీకి వీపీఆర్ గుడ్ బై


## సీఎం జగన్ తీరుతో అసంతృప్తి



- వైసీపీకి మరో షాక్
- రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి రాజీనామా
  వ్యక్తిగత కారణాల వల్లే వీడుతున్నట్లు ప్రకటన
- రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన వీపీఆర్
- వేమిరెడ్డి వెంట నడిచేందుకు సిద్ధమైన అనుచరగణం
- ఇక నెల్లూరులో వైసీపీ ఖాళీయేనా?!
- \- త్వరలో టీడీపీలో చేరే అవకాశం..! !

2

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)





## అవ్వఎలా ఉన్నారు... నన్ను ఆశీర్వదించండి...

# అభివృద్ధి చేస్తా

- గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్
- మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించిన నాయకులు

మరికొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అందించిన సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఆయనతోనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని ప్రజా అభివృద్ధి జరుగుతుందని.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఏకైక వ్యక్తిమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండాలన్నా, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా పేద బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి పథంలో ఉండాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని ఆయన తెలిపారు.

2

గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

ప్రజాప్రశ్న
గురువారం 22 ఫిబ్రవరి 2024

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఫిబ్రవరి 3 నుంచి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆహ్వాన పత్రికలను శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి సన్నిధానం వద్ద ఉంచి విశేష పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికలు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులకు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ఆలయ కార్యనిర్వహణ అధికారి సంయుక్తంగా అందజేశారు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నేను వెళుతున్నా...వైసీపీకి వీపీఆర్ గుడ్ బై ..!



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నేను వెళుతున్నా అంటూ వైసీపీకి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గుడ్ బై చెప్పారు.వైసీపీకు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు లేఖను పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్ కు పంపారు. రాజ్యసభ సభ్యత్వానికీ రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాల వల్లే వైసీపీని వీడుతున్నట్లు తెలిపారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ, వచ్చే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా జగన్ మోహన్ రెడ్డి ఖరారు చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన భార్య టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కూడా వైసీపీకి రాజీనామా చేశారు. వారు తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేసిన తర్వాత తన నియోజకవర్గంలో పలు చోట్ల అభ్యర్థుల్ని మార్చాలని ఆయన కోరారు. అయితే దానికి సీఎం జగన్ అంగీకరించలేదు. నెల్లూరు సిటీ నుంచి అనిల్ కుమార్ యాదవ్ ను తప్పించినప్పటికీ మళ్లీ ఆయన అనుచరుడికే టిక్కెట్ ఖరారు చేశారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి టిక్కెట్ ఇవ్వాలని కోరారు. కానీ జగన్ అంగీకరించకపోవడంతో మనస్థాపానికి గురయ్యారు. అప్పట్నుంచి వైసీపీకి దూరంగా ఉన్నారు. వైసీపీతో పాటు రాజ్యసభ సభ్యత్వానికి కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజీనామా చేశారు. గనెల్లూరులో వైసీపీ నేతలకు అందుబాటులో లేకుండా ఆయన ఢిల్లీ వెళ్లిపోయారు. తర్వాత జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు ఆయనను కలిసేందుకు ప్రయత్నించారు. అయితే వేమిరెడ్డి తను అందుబాటులో ఉండటం లేదని స్పష్టం చేసి దుబాయ్ వెళ్లిపోయారు. తర్వాత హైదరాబాద్ వచ్చి టీడీపీ అధినేత చంద్రబాబును కలిసినట్లుగా ప్రచారం జరిగింది. టీడీపీలో చేరేందుకు నిర్ణయించుకున్నారని చెప్పుకున్నారు. కానీ అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ కూడా ముగియడంతో ఆయన పార్టీకి రాజీనామా చేసి అధికారికంగా టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

### తెలుగుదేశం పార్టీలో చేరనున్న వేమిరెడ్డి

వేమిరెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి లోక్ సభకు పోటీ చేసే అవకాశం ఉంది. ఆయన భార్య కూడా నెల్లూరు జిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మరో వైపు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజీనామా చేస్తారని తెలియడంతో లోక్‌సభ అభ్యర్థిగా ప్రత్యామ్నాయాన్ని సీఎం జగన్ రెడీ చేసుకుంటున్నారు. విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు అయిన అరబిందో శరత్ చంద్రారెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన శరత్ చంద్రారెడ్డి చాలా కాలం జైల్లో ఉండి అప్రూవర్ గా మారి బెయిల్ తెచ్చుకున్నారు.

### నెల్లూరులో వైసీపీ కీలక నేతలంతా పార్టీ మార్పు

నెల్లూరులో వైసీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. కీలక నేతలు టీడీపీలో చేరగా అనిల్ కుమార్ యాదవ్ ను నర్సరావుపేట పంపించారు. దీంతో ఇప్పుడు మేకపాటి కుటుంబం, కాకాణి గోవర్ధన్ రెడ్డి మాత్రమే ఉన్నారు. మేకపాటి రాజమోహన్ రెడ్డి వయసు కారణంగా చురుకుగా లేరు. ఆయన కుమరుడు, ఆత్మకూరు ఎమ్మెల్యే మాత్రమే ప్రజల్లో తిరుగుతున్నారు. వైసీపీకి నెల్లూరులో దిగ్గజ నేతలుగా పేరున్న ఆనం, కోటంరెడ్డి వంటి వారంతా టీడీపీలో చేరిపోయారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి కూడా చేరుతారని తరచూ ప్రచారం జరుగుతోంది.

## అవ్వఎలా ఉన్నారు.. నన్ను ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా!



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. చిట్టమూరు మండలం లో నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంచుతూ చంద్రబాబు ప్రకటించిన మినీమేనిఫెస్టో పథకాల గరించి వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రజా విజయంతో సాధ్యమవుతుందని అన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయని ఆయన మోసాలు ఆయన ఎన్నిక హామీలు ప్రజలకు అర్థమయ్యే అని,వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. చంద్రబాబు తిరిగి సీఎం అయితేనే రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కావున ప్రతిఒక్కరూ టీడీపీ విజయానికి పాటు పడాలని కోరారు.చిట్టమూరు మండలం వైకాపా నాయకులు దూదేకుల సంఘం అధ్యక్షులు తేదేపా లో చేయడం సంతోషంగా ఉందన్నారు.చిట్టమూరు మండలం - చిట్టమూరు దూదేకుల సంఘం అధ్యక్షులు, వైకాపా మైనారిటీ సెల్ నాయకులు ఉప్పలమర్తి గ్రామం ఎస్కే హుస్సేన్ ని మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చిట్టమూరు మండలం నందు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ,గత 20 రోజులుగా చేస్తున్న ఇంటింటికి ప్రచారం పాదయాత్ర చివరి రోజు ముగింపు కార్యక్రమం లో భాగంగా పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ ఇంటింటికి పాదయాత్ర చేపట్టిన కిషోర్ నాయుడు గ ఎంతో నిబద్ధతతో పూర్తి చేశారు.నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులకు ఆదర్శంగా నిలిచి ఈ రోజు ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమం చేపట్టి పూర్తి చేసి నిలిచారు.ప్రతి గడపకు వెళ్లి ఒక్క ఛాన్స్ తో ఈ అందరిని మోసం చేసిందని తెలుపుతూ,చంద్రబాబు గారు వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమలను ప్రజలకు తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగిన కిషోర్ నాయుడు కి అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







ప్రజాప్రశ్న గురువారం 22 ఫిబ్రవరి 2024

# వైకాపా మునిగిపోయే పడవ



- త్వరలో సముద్రంలో మునిగిపోవడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్
- వైకాపా పాలన నచ్చక తెదేపాలోకి వలసలు..
- భారీగా చేరికలు
- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పాశం సునీల్ కుమార్

*వైకాపా పాలనలో అవినీతి, అక్రమాలు భరించలేక ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు స్వచ్ఛందంగా తెదేపాలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు.గూడూరు నియోజకవర్గం పలు ప్రాంతాల నుంచి వందమంది ప్రజలు నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని. మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పాశం సునీల్ కుమార్ వీరందరికి పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. పాశం సునీల్ కుమార్ నాయకత్వంపై నమ్మకంతో టీడీపీలో చేరుతున్నట్లు వారంతా ప్రకటించారు. పాశం సునీల్ కుమార్ నుఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకొంటామని తెలిపారు. రోజు రోజుకి టీడీపీకి ఆదరణ పెరుగుతుందన్నారు. నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో ప్రజలు టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. కొత్తగా వచ్చే వారిని గౌరవిస్తూ అందరూ కలిసి మెలిసి పార్టీ కోసం పని చేయాలన్నారు. ప్రజలు నాయకులు పార్టీలో చేరడం అత్యంత సంతోషమని వారందరికీ హృదయ పూర్వకంగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అందరూ పార్టీ విజయం కోసం పని చేయాలని పాశం సునీల్ కుమార్ కోరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు*

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

వైకాపా మునిగిపోయే పడవని త్వరలో సముద్రంలో కూడా మునిగిపోవడం ఖాయమని ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని.ఆ పార్టీ నేతలూ తెలుసుకున్నారని.అందుకే పిలిచి సీటు ఇస్తామన్నా దణ్ణం పెట్టి పారిపోతున్నారని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశం సునీల్ కుమార్ విమర్శించారు. ఓటమి భయం పట్టుకునే జగన్... ఇష్టానుసారం అభ్యర్థులను మార్చుతున్నారన్నారు. మార్పుల్లో సీనియర్ లకుఅన్యాయం చేస్తున్నారని విమర్శించారు.తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వైసిపి పార్టీ నుండి అనేకమంది నాయకులు టిడిపిలోకి వస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని గూడూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోట మండలం కేశవరం గ్రామంలోని పలువురు వైసీపీ నాయకులు టిడిపి పార్టీలో చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అనేకమంది తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని తెలిపారు పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని అందరూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు రాబోయే రోజుల్లో ఇంకా అనేకమంది పార్టీలోకి వస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు ,సర్వోత్తమ్ రెడ్డి ,బిల్లు చెంచురామయ్య ,చాన్ భాష ,తదితరులు పాల్గొన్నారు.









# క్రీడారంగం వైపు విద్యార్థులు ముగ్గు చూపాలి

- ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపాల్ రూపదేవి



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** విద్యార్థులను క్రీడల వైపు వారి తల్లిదండ్రులు ప్రోత్సహించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపాల్ రూపదేవి తెలిపారు. గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని గోగినేనిపురం గ్రామంలో ఉన్న ఆదిశంకర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించారు .గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని గోగినేనిపురం గ్రామంలో ఉన్న ఆదిశంకర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూప దేవి మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా వారం రోజులపాటు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ క్రమంలో వినూత్నంగా విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు . విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు.

# జగనన్న విలేజ్ క్లినిక్స్ లో విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలి

- విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ గురవయ్య



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్ %ఐ% మెయింటనెన్స్ కె. గురవయ్య బుధవారం విద్యుత్ భవన్లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జగనన్న విలేజ్ క్లినిక్స్ రాబోతున్నాయని ఈ విలేజ్ క్లినిక్ కు సంబంధించిన విద్యుత్ సరఫరా విషయంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయాలని తెలిపారు. వీధి దీపాలు పగటిపూట వెలుగుతున్నాయని కావున ప్రతి ఒక్క సెక్షన్ ఆఫీసర్ ఈనెలాఖరి లోపల స్ట్రీట్ లైట్స్ కు థర్డ్ వైరు ఉందా లేదా ఆన్ అండ్ ఆఫ్ స్విచ్లు కరెక్ట్ గా ఉన్నాయా లేదా లేకపోతే సరిచేసి ఈనెల 29 లోపల అన్ని కరెక్ట్ గా ఉన్నాయని సంబంధిత అధికారి ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని 33 కె.వి మరియు 11 కె.వి. ఓవర్ లోడ్ ఫీడర్స్ ను గుర్తించి వాటిని సరిచేయాలని సూచించారు. అవసరమైన చోట 11 కె.వి.ఫీడర్స్ మరియు 33 కె.వి.ఫీడర్స్ క్రొత్త వాటికి ఎస్టిమేట్స్ సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. జిఐఎస్ సర్వే ను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ప్రసన్నకుమార్, బెనర్జీ, జనార్ధన్, పరంధామయ్య, నరేంద్ర రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు,అశోక్, భాను నాయక్ పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
గురువారం 22 ఫిబ్రవరి 2024

# 10 పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత... సాధించేలా కృషి చేయాలి



- సంక్షేమ శాఖల ద్వారా ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో అందేలా
- సంబందిత శాఖ అధికారులు కృషి చేయాలి
- చదువుకు అధిక ప్రాధాన్యతనిస్తూ
- వసతి గృహాలలోని పిల్లల స్టడీ అవర్స్ పైన సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- 2024 - పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ : డా. జి లక్ష్మీశ

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చదువుకు అధిక ప్రాధాన్యతవిస్తూ.. గురుకులలో, వసతి గృహాలలోని విద్యార్థుల స్టడీ అవర్స్ పైన సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, బిసి సంక్షేమ శాఖ, బిసి కార్పొరేషన్, విభిన్న ప్రతిభా వ%శీ%తులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమం శాఖ, ఎస్ సి కార్పొరేషన్, జిల్లా మైనారిటీ సంక్షేమం శాఖ, జిల్లా కోఆర్డినేట్ గురుకుల పాఠశాల శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, వసతి గృహాల మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో చదువుతున్న పిల్లల స్టడీ అవర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి పదవ తరగతి పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట ప్రభుత్వ%శీ% ఎస్ సి, ఎస్ టి, బిసి, మైనారిటీ, వికలాంగుల శాఖ విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పథకాల లబ్ధి వారికి చేకూరేలా సంక్షేమ శాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. వసతి గృహాల నిర్వహణ, పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక%శీ%, మొబైల్ డిస్పెన్సరీ యూనిట్, వైయస్సార్ కళ్యాణమస్తు, చేయూత ఈ బీసీ, కాపు నేస్తం వంటి సంక్షేమ పథకాలు విద్యార్థులకు, లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి భాస్కరరెడ్డి, బిసి కార్పొరేషన్ అధికారి శ్రీదేవి, విభిన్న ప్రతిభా వ%శీ%తులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమం శాఖ అధికారి శ్రీనివాసులు, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి మేఘనాథ్, జిల్లా మైనారిటీ సంక్షేమం శాఖ అధికారి చిన్నారెడ్డి, జిల్లా కోఆర్డినేట్ గురుకుల పాఠశాల అధికారిని జయ భారతి తదితరులు పాల్గొన్నారు .

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- ప్రజల ఆశీస్సులతో రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజారంజకపాలన అందిస్తాం
- దోమలు లేని నెల్లూరు కోసం 90 శాతం మేరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు పూర్తిచేశాం
- మిగిలిన 10 శాతం పనులు చేయలేక నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం
- ప్రజలంతా టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ సతీమణి రమాదేవి



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో నెల్లూరు నగరంలో అభివృద్ధి అనేది శూన్యమైపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 42వ డివిజన్ మన్సూర్‌నగర్‌లో ఆమె బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి పర్యటించారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అక్కడ ఉన్న సమస్యలను ప్రాథమికంగా పరిశీలించారు. టీడీపీ మినిమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ క్రమంలో ప్రజలు ఆమెకు భరోసా ఇస్తూ మాట్లాడారు. స్థానిక సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయా డివిజన్లలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నెల్లూరులో ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా ప్రజలను ఇబ్బందులు పాలు చేశారని దుయ్యబట్టారు. ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వ హయాంలో డాక్టర్ పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో స్వచ్ఛనెల్లూరుగా తీర్చి దిద్దేందుకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టారని చెప్పారు. దోమలు లేని నెల్లూరును చూడాలన్న నారాయణ కల మేరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజిని తీసుకొచ్చి దాదాపు 90 శాతం మేరకు పనులు పూర్తి చేయడం, అప్పుడు ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో వచ్చిన వారు మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయలేకపోవడంతో ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజారంజక పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలంతా టీడీపీకి మద్దతుగా నిలిచి నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో డాక్టర్ పొంగూరు నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రమాదేవి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, మహిళ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.








ప్రజాప్రశ్న గురువారం 22 ఫిబ్రవరి 2024

# ప్రచారంలో దూసుకుపోతున్న పాశిం సంధ్యారాణి



- అరాచక పాలనకు స్వస్తి పలకాలి
- మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి

*అరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి ప్రజలకు పిలుపుఇచ్చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని, ప్రభుత్వ భూములు అన్నవి కబ్జాకు గురి అవుతున్నాయని , భూమాఫియా మట్టి మాఫియా దోచుకు తింటున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, దీనిని సరిచేయాలంటే చంద్రబాబే సిఎం కావాలని చెప్పారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.రానున్న కాలంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ మ్యానిఫెస్టో రూపొందించామని, సూపర్ సిక్స్ పేరిట రూపుదిద్దుకున్న ఈ ఎన్నికల ప్రణాళికలో ఆడబిడ్డ నిధి కింద పద్దెనిమిదేళ్లపై బడిన మహిళలకు 1500 చొప్పున రూ.పది వేలు చెల్లిస్తామని అన్నారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎందరు చదువుకున్న పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున చెల్లిస్తామని తెలిపారు. ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని ఆడబిడ్డలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు.*

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అరాచపాలనకు స్వస్తిఫలకాలని రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవించాలంటే తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు. బాబు ష్యూరిటీ



%--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు పట్టణం కృష్ణ మందిరం ప్రాంతం నందు పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, శివకుమార్, రావుల శివప్రసాద్ గౌడ్, స్థానికులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.భాగంగా.రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో మహిళలపై దాడులు, అఘాయత్యాలు అధికంగా జరుగుతున్నాయి, యువత కు జాబ్ లు లేకుండా చేయడంతో యువత గంజాయి, దోపిడీ లకు పాల్పడుతున్నారని అని ఆమె అన్నారు.రాష్ట్రం మరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని,రేపు చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.





# కుట్రపూరితంగానే వరుసగా మీడియా పై దాడులు

- అరాచక పరిస్థితులపై గవర్నర్, ఎన్నికల కమిషన్ అధికారులు స్పందించాలి
- మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** వైసీపీ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి అని మాజీ మంత్రితెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.ఓ వైపు ప్రతిపక్ష నాయకులు, మరోవైపు మీడియా ప్రతినిధులు, కార్యాలయాలపై దాడులు జరగడం దురదృష్టకర పరిణామం చోటు చేసుకుంది అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి వేతనాలు లేకున్నా నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికే అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరించే విలేకరుల పట్ల వైసిపి నాయకులు విచక్షణ రహితంగా దాడులకు తెగబడడం అమానుష చర్య అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సేవా దృక్పథంతో నిత్యం ప్రజల పక్షాన అటు పాలకులకు,



ఇటు ప్రజలకు మధ్య వారదులుగా ఉన్న ఫోర్త్ ఎస్టేట్ పై దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఏ పార్టీ కార్యక్రమాలకైనా, రాజకీయ పార్టీలకు అతీతంగా న్యూస్ కవరేజ్ కు వెళ్లే పాత్రికేయులపై రాజకీయ పార్టీలు వ్యక్తిగత దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను ఎండగడుతున్న మీడియాకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ఓ పథకం ప్రకారం దాడులకు తెగబడుతున్నారు .కుట్రపూరితంగానే ఈ దాడులకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది.మొన్న రాప్తాడులో సీఎం సభలోనే ఫొటో గ్రాఫర్ పై దాడి చేసిన వైసీపీ మూకలు నిన్న మరింత బరితెగించడం దుర్మార్గంకర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడి చేయడంతో పాటు మద్దికెరలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ ను చావగొట్టారు .ఒంగోలులో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డిపై హత్యాయత్నం జరిగింది.పట్టపగలు ఇన్ని దారుణాలు జరుగుతుంటే పోలీసు వ్యవస్థ ఏమైపోయిందిటీడీపీ నేతలు, మీడియా ప్రతినిధులపై దాడులు జరుగుతుంటే స్పందించవద్దని ప్రభుత్వ ఆదేశాలేమైనా ఉన్నాయా -ఈ దారుణాలను తీవ్రంగా ఖండిస్తున్నాను. దుండగుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకష్ణతో పాటు టీడీపీ నేత మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి త్వరగా కోలుకోవాలనిఆకాంక్షిస్తున్నాను ఎన్నికల సమీస్తున్న తరుణంలో మీడియాపై జరుగుతున్న వరుస దాడుల విషయంలో గవర్నర్ తో పాటు ఈసీ అధికారులు జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాప్రశ్న గురువారం 21 ఫిబ్రవరి 2024

# ఆ ఒక్క కారణంతోనే....వైసీపీకి వీపీఆర్ రాజీనామా




- అసలు ఎంపీలు.. ఎమ్మెల్యేలకే దిక్కులేదు
- రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది
- డబ్బుల కోసం రాజకీయాల్లోకి రారు
- ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై మాజీ మంత్రి నారాయణ ఫైర్
- వీపీఆర్‌తో ఆగదు...ఇంకా చాలా జరుగుతాయ్...
- ప్రజలందరూ చూస్తూ ఉండండి

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) :** నెల్లూరు నగరం 48వ డివిజన్‌లో జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి రాజీనామాపై స్పందించారు. అనంతరం...నారాయణ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన కారణంగానే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆ పార్టీకి రిజైన్ చేశారని తెలిపారు. ఆయన ఇక నియంతలా పరిపాలన చేయడంతోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో.ప్రజలందరి అభిప్రాయం తీసుకునే పరిపాలన సాగించాలన్నారు. 200 సంవత్సరాలకు పైగా మనం బ్రిటీష్ పరిపాలనలో ఉన్నామని.అప్పుడు వాళ్లు ఏది చెబితే అది వినాల్సిందేనని.అయితే అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు మనం బయటకు వచ్చామన్నారు. ఐదేళ్లకు ఒక సారి నాయకుడిని ఎన్నుకునే ప్రజా పాలన చేసుకునే స్టేజికి వచ్చామని చెప్పారు. కానీ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో అది లేదని విమర్శించారు. అసలు ఈ ప్రభుత్వంలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకే దిక్కు లేకుండా పోయిందని.వారికే అపాయింట్ మెంట్లు కూడా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ఎవరూ కూడా డబ్బుల కోసం రాజకీయాల్లోకి రారని.గౌరవం కోసం వస్తారని చురకలంటించారు. ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎవరికి గౌరవం ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలోనే వైసీపీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు చాలా వరకు రాజీనామా చేసి.తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగిందన్నారు. అదే విధంగా నెల్లూరులోని ముఖ్య నేతఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా వైసీపీకి రాజీనామా చేసిబయటకు వచ్చేశారన్నారు. ఇంకా ఇలాంటివి చాలా జరుగుతాయని చెప్పారు.

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ

తెలుగుదేశం ప్రభుత్వం అంటేనే కార్మికుల ప్రభుత్వమని తెలిపారు. ఆటో కార్మికులంటే.నాకునారాయణకు ఎంతో ఇష్టమన్నారు. ఎందుకంటే కష్టపడి జీవించేవాళ్లన్నారు. ఇలాంటివి ఏదో ఒక విధంగా ఆదుకోవాలన్నదే మా దృక్పథం అని చెప్పారు. నేను గత ఆరు నెలల క్రితమే చెప్పానని.వైసీపీ ఇక రాదని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పై మరో సారి సెటైర్లు వేశారు. మొన్నటి వరకు తొడలు కొట్టావ్.మీసాలు తిప్పావ్.ఇప్పుడేమైందిచివరికి నరసారావుపేటలో పడ్డావన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకాలు.దౌర్జన్యాల కారణంగానే.ఎంతో మంది పార్టీని వీడి.నీతి నిజాయితీ కలిగిన తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడకెళ్లినా....తెలుగుదేశం తెలుగుదేశం.నెల్లూరులో ఏ ఇంటికి వెళ్లినానారాయణ నారాయణ ఇదే మాట వినపడుతోందని పేర్కొన్నారు. 2024లో నెల్లూరు సిటీలో నారాయణ లక్ష మెజారిటీతో భారీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయిలో అడుదాం ఆంధ్ర ఫైనల్ పోటీల్లో





**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** అడుదాం ఆంధ్ర 2023 ఫైనల్ పోటీలలో గెలుపొందిన తిరుపతి జిల్లా క్రీడాకారుల ను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మిశ. ఈ నెల 9 నుండి 15 వరకువిశాఖపట్నం నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడదాం ఆంధ్ర ఫైనల్ పోటీల లో తిరుపతి జిల్లా కు చెందిన గెలుపొందిన క్రీడాకారుల ను బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు క్రీడాకారుల ను కలెక్టర్ అభినందించారు. ఫైనల్ పోటీలలో కబడ్డీ విభాగంలో తిరుపతి జిల్లాకు చెందిన పురుషులు కబడ్డీలో ద్వితీయ స్థానం, బ్యాట్మెంటన్ పురుషుల విభాగంలో తిరుపతికి జిల్లాకు చెందిన పురుషులు ద్వితీస్థానం సాధించడం జిల్లాకు గర్వకారణంని, ఈ సందర్భంగా కలెక్టర్ విజేతలకు ట్రోఫీ, సిల్వర్ మెడల్స్, ప్రశంసా పాత్రలను క్రీడాకారులకు అందజేసి శాలువా తో సన్మానించి అభినందించారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ని యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలుపలికి తీయాలని జిల్లా కలెక్టర్ పిడీలు,పి ఈ టీలను ఆదేశించారు.బ్యాట్మెంటన్ క్రీడాకారులకు ఏ.సుమన్,సతీష్ లకు రూ.3 లక్షలు మరియు కబడ్డీ క్రీడాకారులకు ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయలు ప్రభుత్వం నగదు ను అందజేసిందని జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ,కోచ్ లు,పిడీలు,పిఈటీలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకం

- జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మిశ,



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** 2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మిశ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం నందు డి ఆర్ ఓ. పెంచల కిశోర్ తో కలసి 2024 సాధారణ ఎన్నికల కు సంబంధించి నియమించిన నోడల్ ఆఫీసర్ల వారికి కేటాయించిన సహాయక సిబ్బందికి ఎన్నికల లో నిర్వహించవలసిన విధుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 - సాధారణ ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకమని.నోడల్ ఆఫీసర్లు కు కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సహాయక సిబ్బందితో సమన్వయ చేసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు.తిరుపతి జిల్లా ఏర్పడ్డాక మొదటి సారిగా ఎలక్షన్స్ జరుగుతుందని,జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్స్టగామ్ సోసియల్ మీడియాలో ఎప్పటికిఅప్పుడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి,జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చే చుచనలు అప్ లోడ్ చేయాలని సంబందించిన నోడల్ అధికారిని ఆదేశించారు.గతం లో ఎన్నికలు సార్లు ఎన్నికల విధులు నిర్వహించినను,ఎలక్షన్ విధులు కొత్తగానే ఉంటుందని, నోడల్ ఆఫీసర్లు అందరు ఎన్నికల నియమావళి కి సంబందించిన బుక్ ను పూర్తిగా చదువుకొని అవగాహన కలిగివుండలన్నారు.ఎలక్షన్స్ విధులు నిర్వహించే అధికారు పాజిటివ్ గా ఆలోచించి, ప్రతిది బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రతీది ఆన్ లైన్ లోను భద్రపరచాలని, మీ కు కేటాయించిన సహాయక సిబ్బంది తో ఎలక్షన్ విధులకు సంబంధించి పనులు పై వారికి శిక్షణ ఇవ్వాలని,ఎన్నికల విధుల పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.

# టీడీపీలోకి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

- ఆయనతో పాటూ భారీగా చేరికలు



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో ఆయనతో పాటూ వైసిపి చెందిన అనేక మంది టిడిపిలో చేరే అవకాశం ఉంది. బుధవారం మధ్యాహ్నం రాజీనామా ప్రకటన చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటూ టిడిపి నేతలు కలిసి తమ మద్దతును తెలియజేశారు. వేమిరెడ్డితో పాటూ వైసిపికి చెందిన నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ఇప్పటికే ఉన్నారు. రూప్ కుమార్ యాదవ్ తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి వేమిరెడ్డికి మద్దతు తెలియజేశారు. టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా టిడిపి కార్యకర్తలతో కలిసి వేమిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా వేమిరెడ్డిని కలిసి తన మద్దతును తెలియజేయడమే కాకుండా టిడిపిలోకి రావాలని ఆహ్వానించారు. నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, 19, 39, 48, 52వ డివిజన్ల వైసీపి కార్పొరేటర్లు కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి తన మద్దతును తెలిపారు. మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్, ఉదయగిరి వైసీపి నేత చేజర్ల సుబ్బారెడ్డి తదితరులు కూడా వేమిరెడ్డిని కలిశారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఆయన్ను కలిశారు. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గానికి చెందిన మెజార్టీ కార్పొరేటర్లు మొత్తం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ముందుకు సాగేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వారితో పాటూ జిల్లా వ్యాప్తంగా జడ్పీటీలు, ఎమ్పీటీసిలు, సర్పంచ్ లు, ముఖ్యమైన నేతలు కూడా వేమిరెడ్డితో పాటూ కొనసాగేందుకు ముందుకు వస్తున్నారు.